క్లుప్తంగా

ఆటల పోటీల్లో ప్రతిభ



విజేతలను అభినందిస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: సరస్వతీ విద్యామందిర్ జిల్లా స్థాయి ఆటల పోటీల్లో రాయదుర్గానికి చెందిన విద్యా మందిర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల అధ్యక్షుడు పోరాళ్ల ధనార్జున, ప్రధానాచార్యులు రాజేశ్వరి సోమ వారం తెలిపారు. గుంతకల్లు విద్యాలయంలో జరిగిన పోటీల్లో 25 పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా, రాయదుర్గం మందిర్‌కు చెందిన 5వ తరగతి అపూర్వ సాయి 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, 100 మీటర్లు, 400 మీటర్ల పరుగుపందెంలో మనోజ్‌కుమార్ మొదటి స్థానం, 200 మీటర్ల పరుగులో, ఖోఖో పోటీల్లో పి.సాయి తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు.

జైనబ్బీ ఉరుసు పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అనంత

ఉరవకొండ: ఆగస్టు 20 నుంచి ప్రారంభమయ్యే హజరత్ బీబీ జైనబ్బీ అమ్మవారిఉత్సవాల పోస్టర్లను వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంతవెంకటరామిరెడ్డి చేతులమీదుగా దర్గా కమిటీ సభ్యులు సోమవారం విడుదల చేయించారు. జిల్లా కేంద్రంలోని అనంత నివాసంలో దర్గా కమిటీ సభ్యులు అనంతను కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. దర్గా కమిటీ అధ్యక్షుడు హోతూరు బాషా, కార్యదర్శి జీఎంఎస్ షాకీర్, ఉపాధ్యక్షుడు బ్యాళ్ల ప్రసాద్, కోశాధికారి జెండా జిలాన్, గౌరవ సలహాదారు మెకానిక్ రహిమాన్, కణేకల్లు యూసుఫ్, శర్మాస్ తదితరులు జిల్లా అధ్యక్షుడు అనంతను సన్మానించారు. అనంతరం నగర మేయర్ వసీంను దర్గా కమిటీ సభ్యులు కలిసి, ఆహ్వాన పత్రిక అందించారు.

ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి

ఉరవకొండ: ప్రతి ఒక్కరూ సహకరిస్తే, ప్లాస్టిక్ రహిత ఉరవకొండగా తీర్చిదిద్దొచ్చని మేజర్ పంచాయతీ ఈఓ గౌస్‌సాహెబ్ అన్నారు. సోమవారం మేజర్ పంచాయతీ ఈఓ గౌస్‌సాహెబ్ పలు వ్యాపార దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. కవర్లు వినియోగిస్తున్న కొన్ని షాపుల యజమానులకు జరిమానా విధించారు. ఈఓ మాట్లాడుతూ కవర్ల వాడకం మేజర్ పంచాయతీలో నిషేధించినట్లు తెలిపారు. అయినా వ్యాపారులు కొందరు ప్లాస్టిక్ కవర్లు వాడడం సరికాదన్నారు. మొత్తం 20 దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకొని రూ.10వేలు జరిమానా విధించినట్లు తెలిపారు.

ఘనంగా మంజునాథస్వామి ఆరాధనోత్సవం

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని మంజునాథస్వామి ఆలయంలో సోమవారం 51వ శ్రావణ మాస ఆరాధనోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూలవిరాట్‌కు కంచు ప్రవళికను పి.రామిరెడ్డి జ్ఞాపకార్థం భార్య పి.అనంతమ్మల కు మా రుడు ఎన్‌ఆర్‌ఐ పి.సోమశేఖర్, పి.ప్రియనందిని దంపతులు రూ.లక్ష విరాళం అందించారు.

గవిసిద్ధేశ్వరుడికి పూజలు

ఉరవకొండ: స్థానిక గవిమఠంలోని గవిలో వెలసిన గవిసిద్ధేశ్వరస్వామికి శ్రావణ మాసం మొదటి సోమవారం సందర్భంగా విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం స్వామికి మహా రుద్రాభిషేకం, మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి, మఠం ఇన్‌చార్జ్ సహాయ కమిషనర్ రాణి తదితరులు పూజలు నిర్వహించారు.

పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



పద్మశాలి సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు

రాయదుర్గంటౌన్: పద్మశాలియ బహూత్తమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక భక్త మార్కండేయస్వామి ఆలయంలో పద్మశాలి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు.పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జింక వసుంధర, పద్మశాలి సంఘం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కార్యవర్గం ఎంపిక జరిగింది. సంక్షేమ సంఘం అధ్యక్షులుగా అరవ శివప్ప, ప్రధాన కార్యదర్శిగా చుంచుల నాగప్ప, ధర్మకర్తగా ఆదినారాయణ, గౌరవాధ్యక్షులుగా పోరాళ్ల గోవిందరాజులు, ఉపాధ్యక్షులుగా సోమ పాండు, పోరాళ్ల శివకుమార్, శ్రీరాముల సిద్దప్ప, పెనుగొండ వెంకటేశులు, గౌరి శంకర్, హనుమంతు, సురేందర్, సోమ రాము, సహాయ కార్యదర్శిగా వరద శ్రీనివాసులు, ప్రసాద్, ప్రసాద్, సత్యనారాయణ, ఉపధర్మకర్తగా చుంచుల వెంకటరమణ, అరవ శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శి భీమనపల్లి గురు రాఘవేంద్రప్రసాద్, అనిల్ కుమార్, ఆడిటర్‌గా నాగరాజు, కృష్ణమూర్తిని ఎంపిక చేశారు. యువజన విభాగం నూతన కమిటీ అధ్యక్షుడిగా మహేష్, ఉపాధ్యక్షుడిగా రాము, ప్రధాన కార్యదర్శిగా రఘు, సహాయ కార్యదర్శిగా చంద్రశేఖర్, కోశాధికారిగా మల్లికార్జునను ఎంపిక చేశారు.

‘దుర్గం’వాసులకు నీటి కష్టాలు

- అటకెక్కిన తాగునీటి సరఫరా
- కరెంట్ సమస్యతో పంపింగ్‌లో జాప్యం, నిండని ట్యాంకులు



రాయదుర్గంలో ట్యాంకర్ వద్ద నీటి కోసం అవస్థలు పడుతున్న జనం

రాయదుర్గంటౌన్: పట్టణంలో తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. గత ఐదారు రోజులుగా తాగునీటి సరఫరా అటకెక్కింది. కొన్ని ఏరియాలకు అరకొరగా సరఫరా చేస్తున్నా పట్టణమంతా సరిగా నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో కాలనీలో దాదాపు నాలుగైదు రోజుల నుంచి నీటి సరఫరా కాలేదు. విద్యుత్ లోవోల్టేజీ సమస్యతో వీరాపురం పంప్‌హౌస్ నుంచి సకాలంలో రాయదుర్గానికి నీరు పంపింగ్ చేసుకోలేకపోతున్నట్లు మున్సిపల్ ఇంజినీరింగ్ సిబ్బంది చెప్తున్నారు. రాయదుర్గంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శాశ్వత తాగునీటి పథకం కింద సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో మూడు నెలలకు సరిపడా నీరు ఉంది. ఇటీవల హెచ్చెల్సీ నుంచి తుంగభద్ర జలాల పంపింగ్ కూడా ప్రారంభమై నీరు సమృద్ధిగా లభిస్తోంది. అయినా పట్టణవాసులకు నీటి కష్టాలు తప్పలేదు. సాధారణంగా పట్టణంలో మూడు రోజులకోసారి నీరు వదులుతున్నారు. విద్యుత్ ఓల్టేజీతో వీరాపురం పంపుహౌస్ నుంచి పట్టణానికి పంపింగ్ చేసుకోలేకపోతున్నట్లు మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది చెప్తున్నారు.

లో ఓల్టేజీతో పంపింగ్‌లో జాప్యం :

లోఓల్టేజీతో వీరాపురం పంప్‌హౌస్‌లో ఒక మోటారు మరమ్మతుకు గురైంది. స్టాండ్‌బై మోటార్లున్నా రెండు మోటార్లను ఒకేసారి ఆపరేట్ చేయలేకపోతున్నారు. కరెంటు సమస్యతో కేవలం ఒక మోటారుతో పంపింగ్ చేసే దుస్థితి ఉండడంతో పట్టణంలోని ట్యాంకులను సకాలంలో నింపుకోలేకపోతున్నట్లు అధికారులు చెప్తున్నారు. రాయదుర్గం నుంచి నీటి సరఫరా పథకానికి ప్రత్యేక కరెంటు ఫీడర్ ఉంది. వీరాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి అనేక గ్రామాలకు విద్యుత్ వినియోగం పెంచడంతో దీని ప్రభావం నీటి పథకంపై పడుతున్నట్లు పేర్కొంటున్నారు. ఈ కారణంగా పట్టణంలోని ఏడు నీటి ట్యాంకులను సకాలంలో నింపుకోలేక వార్డులకు నీరు సక్రమంగా సరఫరా కాని పరిస్థితి.

తప్పని నీటి నష్టాలు :

అధికారులు కారణాలు చెప్తున్నా .. పట్టణ ప్రజలకు మాత్రం నీటి తిప్పలు తప్పడంలేదు. రెండు మున్సిపల్ ట్యాంకులు, ఒక అద్దె ట్యాంకర్ తోలుతున్నా.. ప్రజలకు నీటి అవసరాలు తీరడంలేదు. బోరు నీటి వసతి వున్న ప్రాంతాల్లో ప్రజలు ఏదోలా సరిపెట్టుకుంటున్నా.. కొళాయి నీటిపై ఆధారపడిన కాలనీల్లో నీటి కష్టాలు అధికంగా ఉన్నాయి.

నీరు సక్రమంగా విడుదల చేయాలి



నాలుగైదు రోజుల నుంచి నీరు సరఫరా కాలేదు. సక్రమంగా తాగునీరు సరఫరా కానప్పుడు ప్రత్యామ్నాయంగా కాలనీల్లో సిస్టన్ ట్యాంకుల సౌకర్యం లేదు. అధికారులు స్పందించి కాలనీలో సిస్టన్ ట్యాంకులు ఏర్పాటు చేయాలి. మున్సిపల్ వాటర్ ట్యాంకులు కూడా అవసరమైన చోట రావడం లేదు. అధికారులు స్పందించి నీటి సమస్య తీర్చాలి.

– పుష్పావతి, శాంతినగర్, రాయదుర్గం

లోవోల్టేజీతో నీటి సమస్య

రాయదుర్గంలో తాగునీటి పథకానికి సంబంధించి నాలుగు రోజుల నుంచి లోఓల్టేజీ సమస్య వేధిస్తోంది. దీంతో నీటి సరఫరాలో జాప్యమవుతోంది. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. యుద్ధ ప్రాతిపదికన సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సమస్య పరిష్కారం కాగానే.. పట్టణానికి నీరు సజావుగా సరఫరా అవుతుంది.

– నరసింహులు, మున్సిపల్ ఏఈ, రాయదుర్గం

పైపులైన్‌కు మరమ్మతులు



పైపులైన్‌కు మరమ్మతులు చేస్తునన దృశ్యం

సాక్షి ఎఫెక్ట్..

కూడేరు: కూడేరులోని కలగ్లళ రోడ్డు క్రాస్‌లో పంచాయతీ తాగునీటి పథకం పైపులైన్ లీకేజీతో నీరు వృథాగా పోతోందని.. ‘సాక్షి’లో తాగునీరు వృథా శీర్షికన సోమవారం వార్త ప్రచురితమైంది. అందుకు అధికారులు స్పందించి, తాగునీటి పైపులైన్ మరమ్మతు చేయించారు. దీనికితోడు రోడ్డుపైన కూడా అపరిశుభ్రత తొలగింది.

గుండెపోటుతో వైద్యుడు మృతి



వైద్యుడు నరేంద్ర (ఫైల్)

కళ్యాణదుర్గం రూరల్: పట్టణానికి చెందిన ప్రొఫెసర్ నరేంద్ర (52) గుండెపోటుతో సోమవారం మృతిచెందాడు. తిరుపతి రుయా ఆస్పత్రి ఆవరణలో గుండెపో టు రాగా, సీపీఆర్ అనంతరం మెరుగైన చికిత్స నిమి త్తం స్విమ్స్ తరలించారు. అక్కడ ఆయన మృతి చెందారు. జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ నరేంద్ర ఇటీవలే నెల్లూరు ప్రభుత్వాస్పత్రి నుంచి తిరుపతికి బదిలీపై వచ్చారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కూటమి వైఫల్యాలను ఎండగడదాం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి



బ్రహ్మసముద్రంలో సూపర్ సిక్స్ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

గుమ్మఘట్ట: కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదామని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పూలకుంటలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం గత ఎన్నికల్లో సాధ్యం కాని హామీలను ఇచ్చి, అన్ని వర్గాలనూ వంచించిందన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా పథకాలు సంక్షేమ పథకాలు అందించారన్నారు.

ప్రజా సంక్షేమం విస్మరించిన కాలవ..

టీడీపీ హయాంలో ఎంజేపీ గురుకుల పాఠశాల పనులు ప్రారంభించినా, నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే కాలవ పట్టించుకోలేదని, వైఎస్సార్‌సీపీ అధికారంలో కొచ్చిన తర్వాత రూ.11.36 కోట్లు మంజూరు చేయించినట్లు గుర్తు చేశారు. పాలన పక్కనపెట్టి, కేవలం మట్టి,ఇసుక, కంకర వ్యాపారాలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. అడ్డదారుల్లో సంపాదించేంకు ఉన్న శ్రద్ధ.. ప్రజా సంక్షేమంపై లేదన్నారు.కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని మెట్టు గోవిందరెడ్డి భరోసా కల్పించారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గొని లక్ష్మీకాంతారెడ్డి, ఎంపీపీ భవాని, సర్పంచులు రమేష్, ఉమేష్, అనిల్, రాజేష్, ఎంపీటీసీ గోవింద, మాజీ సర్పంచులు పాలయ్య, కిందింటి పాలయ్య, మాజీ కన్వీనర్ అశ్వర్థరెడ్డి, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, కృష్ణమీనన్, బీటీపీ గోవింద, ఈశ్వర్‌రెడ్డి, హేమారెడ్డి, వెంకటేశులు, స్వామి, బేలోడు రామాంజనేయులు, కేఎం రాజు, నాగప్ప, హను మంతప్ప, భీమరెడ్డి పాల్గొన్నారు.

బియ్యం అందక అవస్థలు పడుతున్నాం

కణేకల్లు: ఇంటింటా రేషన్ పంపిణీ ఎత్తేయడంతో అవస్థలు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. చౌక డిపోల వద్దకు వెళ్లి గంటల తరబడి నిరీక్షించి రేషన్ తీసుకోరావాల్సిన పరిస్థితి ఏర్పడిందని మహిళలు అన్నారు. సోమవారం మండలంలోని బ్రహ్మసముద్రం గ్రామంలో ‘బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ’ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉషారాణి, జిల్లా కోశాధికారి పాటిల్ నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, మాజీ సర్పంచు లోకేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ మల్లికార్జున, స్థానిక నాయకులు కురుబ హనుమంతరెడ్డి ఇంటింటా వెళ్లి కూటమి సర్కారు ఇచ్చిన హామీలపై ఆరాతీశారు. చంద్రబాబు ఇచ్చిన హామీలు నమ్మి మోసపోయామని మహిళలు నాయకులతో చెప్పారు. లక్ష్మీ, బాల సరస్వతి మాట్లాడుతూ రెండు నెలల నుంచి తాము రేషన్ తీసుకునేందుకు చాలా ఇబ్బందులు పడ్డామన్నారు. ఒక స్టోర్ వద్దకెళితే ‘మీకు ఇక్కడ ఇవ్వరు... మరో స్టోర్ వద్దకు వెళ్లాలి’ అని చెప్తున్నారని, అక్కడికెళ్తే మరోచోటకు వెళ్లాలని సూచిస్తున్నారని అన్నారు. జగనన్న సీఎంగా ఉన్నప్పుడే రేషన్ సక్రమంగా ఇళ్ల వద్ద అందేదని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి కురుబ తేజ, కిశోర్, బాషా, వివిధ అనుబంధ సంఘాల నేతలు హళ్లి నాగరాజు, వేమన, యంద్రకాయల వన్నూరప్ప, కెంగుట రామిరెడ్డి, హనుమంతు, సంగప్ప, భీమిరెడ్డి, బెణికల్లు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

కూటమి మోసాలను ఇంటింటా వివరిద్దాం





క్యూఆర్ కోడ్ చూపుతున్న మెట్టు, నాయకులు, హాజరైన నాయకులు, కార్యకర్తలు

బొమ్మనహాళ్: సూపర్ సిక్స్ పథకాల పేరుతో ఎన్నికల్లో హామీలు ఇచ్చి.. అధికారంలోకొచ్చిన తర్వాత కూట మి నేతలు అమలు చేయకుండా మోసం చేశారని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి అన్నారు. సోమవారం ఉద్దేహాళ్ రాధిక కాంప్లెక్స్‌లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామంజనేయులు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మెట్టు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసి కూడా సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేయడం సరికాదన్నారు.

రాష్ట్రాన్ని అమ్మేయాలనడం సిగ్గుచేటు ..

రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా చంద్రబాబు మోసం చేస్తున్నారని, ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1,500 ఇస్తామని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమని ఎన్నికలప్పుడు ఊదరగొట్టి, నేడు ఆ పథకాలు అమలు చేస్తే రాష్ట్రాన్ని అమ్ముకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అనడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ.. ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా చంద్రబాబు మోసం చేస్తున్నారని మెట్టు విమర్శించారు. కూటమి ప్రభుత్వం మోసాలను వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పంచాయతీ రాజ్ ఉపాధ్యక్షుడు వెంకటాక్షిపతిరెడ్డి, వైస్ ఎంపీపీ కందేపల్లి రమేష్, నాయకులు ఎంసీహెచ్ రాజ్‌కుమార్, ఎల్.లోకేష్, పయ్యావుల సత్యన్న, ప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, కోటేశ్వరరెడ్డి, డాక్టర్ బసప్ప, లక్ష్మీనారాయణ, జీఎం నాయుడు, ఫొటో బసవరాజు, వన్నూరుస్వామి, రామకృష్ణ, ఆనంద్‌రెడ్డి, తిప్పేస్వామి, బసవరాజు, కృష్ణ, గాదిలింగ, వన్నూరుస్వామి, జయరామ్‌రెడ్డి, మాబుసాబ్, ఖాజాసాబ్, ప్రభాకర్‌గౌడ్, రంగారెడ్డి, ముక్కన్న, హనుమేష్, వెంకటేష్, నుంకేష్, రాముడు, హరి, జగన్, చరణ్, లింగన్న, శీన, దేవన్న, మల్లికార్జున, చిదానంద తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని చిందనూరు కల్యాణ మంటపంలో విశ్రాంత అధ్యాపకుడు హనుమంతరెడ్డి కుమారుడు తిప్పారెడ్డి, శివాని వివాహానికి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సోమవారం హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించారు.

కణేకల్లు: యర్రగుంట గ్రామంలో సోమవారం జరిగిన రంగారెడ్డి కూతురు భార్గవి, వినీత్‌కుమార్‌రెడ్డి పెళ్లి రిసెప్షన్‌లో మెట్టు గోవిందరెడ్డి పా ల్గొన్నారు. మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పాటిల్ చెన్నకేశవరెడ్డి, ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి హళ్లి నాగరాజు, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, నాయకులు కెంగుట రామిరెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం మాస్టర్‌ప్లాన్ ముసాయిదా విడుదల



రాయదుర్గం మున్సిపల్ కార్యాలయం

రాయదుర్గం/రాయదుర్గం టౌన్ : పట్టణాభివృద్ధిలో కీలకమైన బృహత్ ప్రణాళిక (మాస్టర్ ప్లాన్) రూపకల్పనకు మార్గదర్శకాలు జారీ అయ్యాయి. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు మాస్టర్ ప్లాన్ ముసాయిదా జాబితాను విడుదల చేశారు. వచ్చే నెల ఆగస్టు 25 వరకు దీనిపై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తారు. ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, ఇతర చేర్పులు, మార్పులపై సందేహాలు ఉంటే అహుడా అధికారులు అమల్లోకి తెచ్చిన సెల్: 6300876809లో పంపేలా కార్యాచరణ చేపట్టారు. లేదా స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు రాతపూర్వకంగా సందేహం తెలపొచ్చని ముసాయిదాలో పొందుపరిచారు.

రాయదుర్గం ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పట్టణ ప్రణాళికను ఓ కొలిక్కి తెచ్చింది. రాడికల్ సర్వే సంస్థకు బృహత్ ప్రణాళిక తయారీ బాధ్యతను అప్పగించి, 2023లోనే తుది జాబితాకు మార్గదర్శకాలు జారీ చేసింది. అదే సమయంలో జగనన్న శాశ్వత భూ–హక్కు, భూరక్ష పథకంలో బాగంగా ప్రభుత్వ స్థలాలను గుర్తించేందుకు డ్రోన్ సర్వేకు అనుమతులు అందాయి. దీంతో పట్టణ ప్రణాళిక అమలులో జాప్యం జరిగినా 2024లో మళ్లీ తెరపైకి తెచ్చారు. చివరలో ఎన్నికలు రావడం.. ఆతర్వాత కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ఆలస్యమైంది. ఎట్టకేలకు కొత్త ముసాయిదా విడుదలైంది. 2001లో మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించి 2002లో ఆమోదించారు. 2021 వరకు కొనసాగేలా గెజిట్‌లో ప్రకటించారు. నేటికీ పాత ప్లానే అమలులో ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణంలో 32 వార్డులు 75 వేల మంది జనాభ ఉన్నారు. వివిధ చేతి వృత్తులు, ఇతర వ్యాపారాలపై సుమారు 10,852 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. కొత్త మాస్టర్ ప్లాన్‌ను 2001 నుంచి 20 ఏళ్ల పాటు లెక్కిస్తారు. అంటే 2047 వరకు గెజిట్ తయారుచేసేలా అధికారులు కార్యచరణ చేపట్టారు. మున్సిపాలిటీ ముసాయిదా మాస్టర్‌ప్లాన్ విడుదలపై మున్సిపల్ చైర్‌పర్సన్ పోరాళ్ల శిల్ప మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా కొత్త మాస్టర్ ప్లాన్ అమలులోకి తీసుకొస్తామన్నారు. ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, ప్రాధాన్యతను పరిశీలిస్తామన్నారు. పట్టణ రూపురేఖలు మార్చేలా కృషి చేస్తామన్నారు. పాలకవర్గంలో చర్చించి, మార్పులు,చేర్పులపై దృష్టిసారిస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు అనుగుణంగా కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించామన్నారు. ముసాయిదా జాబితాను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. పట్టణ ప్రణాళిక అమలులోకొస్తే మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకొస్తాయని, పట్టణ రూపురేఖలు మారుతాయని, వచ్చే ఆగస్టు 25 వరకు అభ్యంతరాలు స్వీకరించి, ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామన్నారు.

యాజమాన్య పద్ధతులతో మేలైన దిగుబడి



మాట్లాడుతున్న డీఆర్‌సీ ఏఓ రుమానాబేగం

వజ్రకరూరు: ఖరీఫ్ పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా పెట్టుబడులు తగ్గించుకోవచ్చని డీఆర్‌సీ ఏఓ రుమానాబేగం తెలిపారు. సోమవారం గంజికుంట రైతుసేవా కేంద్రంలో ఖరీఫ్ పంటల సాగులో మెలకువలు తెలియజేశారు. డీఆర్‌సీ ఏఓ రుమానాబేగం మాట్లాడుతూ కందిపంట సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా పెట్టుబడులు తగ్గించుకోవచ్చన్నారు. సర్పంచు జయేంద్రరెడ్డి, మండల ఏఓ మధుకర్, వీఏఏలు రాజా, కృపా, ఎంపీఈఓలు రామకృష్ణనాయక్, మోహన్ నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగులో మెలకువలు అవసరం

ఉరవకొండ రూరల్ :ప్రస్తుతం చేపట్టే ఖరీఫ్ సాగులో మెలకువలు పాటించాలని డిస్ట్రిక్ట్ రీసోర్స్ సెంటర్ వ్యవసాయాధికారి లక్ష్మీనరసింహులు, ఏడీఏ సత్యనారాయణ తెలిపారు. సోమవారం మండలం పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో రైతులకు ఖరీఫ్ సాగు శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రామకృష్ణుడు, రైతులు పాల్గొన్నారు.

ఈక్రాప్ నమోదుపై శిక్షణ

కుందుర్పి: మండల వ్యాప్తంగా ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటలను ఈక్రాప్ చేసేందుకు ఏఓ విజయ్‌కుమార్ తదితరులు సోమవారం శిక్షణ ఇచ్చారు. రైతు ఏ పంట సాగుచేస్తే అదే పంటను ఈక్రాప్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ కులశేఖర్‌రెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మెనూ పాటించకుండా పిల్లల పొట్ట కొడతారా?



ఉరవకొండ ఎస్సీ హాస్టల్‌లో భోజన నాణ్యతను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ విద్యార్థి నాయకులు



కళ్యాణదుర్గం బీసీ హాస్టల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ విద్యార్థి నాయకులు

ఉరవకొండ: కనీసం మెనూ పాటించకుండా పిల్లల పొట్ట కొడతారా? అని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు సాకే పురుషోత్తం ఎస్సీ హాస్టల్ వార్డెన్, వర్కర్లను నిలదీశారు. సోమవారం స్థానిక ఎస్సీ నం .1, ఎస్సీ–2 బాలుర కళాశాల హాస్టళ్లను వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నాయకులు తనిఖీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి సంక్షేమ వసతి గృహాల నిర్వహణ గాలికొదిలేశారని, వసతి గృహాల్లో కనీసం దుప్పట్లు, ట్రంకు పెట్టెలు ఇప్పటికీ ఇవ్వ లేదన్నారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు వినోద్‌కుమార్, చాందు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమం పట్టించుకోని ప్రభుత్వం

కళ్యాణదుర్గం రూరల్: కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర నేత షేక్షావలి, తాలూకా అధ్యక్షుడు ఎరుకుల అజయ్ విమర్శించారు. సోమవారం పట్టణంలోని బీసీ హాస్టల్‌ను వారు తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, భోజన నాణ్యత తదితరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉండగా విద్యారంగానికి పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. యూత్‌వింగ్ అధ్యక్షుడు చరణ్, మున్సిపాలిటీ విభాగం దొడగట్ట మురళి, ఓం ప్రకాష్, అజయ్, నవీన్, మహాదేవ, రాజు, రమేష్, బాషా పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మొక్కలను బాధ్యతగా పెంచాలి

కళ్యాణదుర్గం రూరల్: మొక్కలను బాధ్యతగా పెంచాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హర్షలత తెలిపారు. సోమవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ప్రకృతి పరిరక్షణపై క్విజ్ నిర్వహించారు. ఉపాధ్యాయులు సూర్యనాగిరెడ్డి, చాముండేశ్వరమ్మ, ప్రభావతి, రుక్మిణీ బాయి, సుజాత, శశికిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

ఉరవకొండ రూరల్: ఉరవకొండ – గుంతకల్లు వెళ్లే మార్గంలో ప్యాపిలి క్రాస్ సమీపంలో సోమవారం ద్విచక్ర వాహనం అదుపు తప్పి విడపనకల్లు మండలం చీకలగురికి సుంకన్న గాయపడ్డాడు. అతన్ని 108 వాహనంలో ఉరవకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

బొమ్మనహాళ్ పీహెచ్‌సీలో షార్ట్‌ఫిల్మ్ షూటింగ్

బొమ్మనహాళ్: స్థానిక పీహెచ్‌సీలో సోమవారం రాత్రి షార్ట్‌ఫిల్మ్ షూటింగ్ చేశారు. హీరో తల్లి పాత్రధారి కల్పలత మాట్లాడుతూ షార్ట్ ఫిలిమ్ పేరు విజయన్ అని తెలిపారు. ఆర్యన్ ఎస్కే దర్శకత్వంలో సాయి శృతి ప్రొడక్షన్ బ్యానర్‌పై శృతి నిర్మించే షార్ట్ ఫిలింలో హీరోగా జగదీష్, హీరోయిన్‌గా సహారా నటిస్తున్నట్లు తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో 15 రోజుల పాటు షూటింగ్ ఉంటుందన్నారు.

ట్రెంచులు ఏర్పాటు చేయండి

కుందుర్పి: జంబుగుంపల, ఎనుములదొడ్డి అటవీ సరిహద్దుల్లో ట్రెంచులు తవ్వి అడవి పందుల బారి నుంచి పంటలను రక్షించాలని రైతులు రవికుమార్, కృష్ణమూర్తి, రాజయ్య, శ్రీనివాసులు అటవీ బీట్ అధికారి పరమేశ్వరప్పకు సోమవారం వినతిపత్రం అందించారు.

అనేకమార్లు అర్జీలిచ్చుకున్నా స్పందించరా?

కూడేరు: భూసమస్యలపై అనేక మార్లు అర్జీలిచ్చుకున్నా ఎలాంటి పరిష్కారం చేయలేదని పలువురు రైతులు కూడేరు తహసీల్దార్ కార్యలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆవేదన వ్యక్తం చేశారు. హౌసింగ్ డీఈ హనుమప్ప, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, ఎంఈఓ మహమ్మద్ గౌస్, ఏఓ శుభకర్,ఏపీఓ పోలేరయ్య, డిప్యూటీ ఎంపీడీఓ రాధాకృష్ణ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సురేఖ, హార్టికల్చర్ అధికారి జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండానే విండ్ పవర్ పనులు

కళ్యాణదుర్గం: తమ పంచాయతీలో పంచాయతీ తీర్మానం, అనుమతి లేకుండానే ఎకోరియన్, పలు ఎనర్జీ కంపెనీలు గాలిమరలను ఏర్పాటు చేస్తున్నాయంటూ కంబదూరు మండలం రాళ్ల అనంతపురం సర్పంచు దాసరి మంగమ్మ కలెక్టరేట్‌లోని పీజీఆర్‌ఎస్‌లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మకు సోమవారం ఫిర్యాదు చేశారు. డి.పట్టా రైతులకు కూడా కొంత డబ్బు ఇచ్చి, భూసేకరణ చేస్తున్నారని తెలిపారు. గాలి మరల పనులు చేస్తుండటంతో పంచాయతీలో రోడ్లు ధ్వంసమయ్యాయన్నారు. రాళ్ల అనంతపురం పంచాయతీకి స్వచ్ఛ భారత్ పథకం కింద మంజూరైన ట్రాక్టర్లు మాయమయ్యాయని ఫిర్యాదులో తెలిపారు. గ్రామానికి మంజూరైన మహేంద్ర 275 రెండు ట్రాక్టర్లను అప్పటి పంచాయితీ కార్యదర్శి పరమేశ్వర, ఈఓఆర్డీ బాలాజీలు తీసుకెళ్లారని, ఇప్పటి వరకు అవి ఎక్కడ ఉన్నాయో తెలియదని ఫిర్యాదు చేశారు.

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

కుందుర్పి: మండలంలోని బెస్తరపల్లి, ఎనుములదొడ్డి ప్రాంతాల్లోని 19 దుకాణాల్లో సోమవారం తనిఖీలు చేసినట్లు ఏఓ విజయ్‌కుమార్ తెలిపారు. కుందుర్పిలో టీడీపీ నాయకుడికి చెందిన వెంకటేశ్వర ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. కాగా తమ ప్రభుత్వం అధికారంలో ఉందని.. ఏటా వ్యవసాయాధికారులకు రూ.లక్షలు ముట్టజెప్తున్నామని, అయినా ఏడీఏ యల్లప్ప తననే ఎందుకు టార్గెట్ చేస్తున్నారో తెలియడంలేదని దుకాణ యజమాని ప్రశ్నించినట్లు సమాచారం.

స్పాట్ అడ్మిషన్లు

ఉరవకొండ రూరల్: చిన్నముష్టూరు వద్దనున్న పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్లు ప్రిన్సిపల్ అష్రఫ్ అలీ సోమవారం తెలిపారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

రాయదుర్గంటౌన్/ఉరవకొండ/కూడేరు/గుమ్మఘట్ట: రాయదుర్గం, ఉరవకొండ, కూడేరు, గుమ్మఘట్ట మండలాల్లో శ్రావణసోమవారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తిశ్రద్ధలతో నాగుల కట్టల వద్ద పుట్టలకు పాలుపోసి, మొక్కులు చెల్లించుకున్నారు.

సుగంధ ద్రవ్యాలతో పరమేశ్వరుడికి అభిషేకం

కూడేరు: కూడేరు సంగమేశ్వర స్వామి ఆలయంలో పార్వతీపరమేశ్వరులకు సుగంధ ద్రవ్యాలతో అభిషేక పూజలు చేశారు. సోమవారం జిల్లా నలమూలల నుంచి భక్తులు తరలివచ్చి, పూజల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు.

దళారులను నమ్మి మోసపోకండి

కళ్యాణదుర్గం: కార్యాలయానికి వచ్చే వారు దళారులను నమ్మి ఎవరూ మోసపోవద్దు.. ఎవరికీ డబ్బులు ఇవ్వకూడదు అంటూ మున్సిపల్ కమిషనర్ వంశీ కృష్ణభార్గవ్ పోస్టర్లు గోడలపై అతికించడంపై పలువురు చర్చించుకుంటున్నారు. కమిషనర్ ఇలా బహిరంగంగా పోస్టర్లు ఏర్పాటు చేయించి, డబ్బులు చెల్లించిన తర్వాత ఖచ్చితంగా రసీదు పొందాలని ఏర్పాటు చేశారని కార్యాలయ వర్గాలు తెలిపాయి.